ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -360 పేజీలు - 08 వెల - 06/-
ఆదివారం 6 ఏప్రిల్ 2025

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

**మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన డిసనాయక**



2లో

# పీ4తో పేదరికాన్ని తరిమేద్దాం

**ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు**





2లో

- పేదరికం పోవాలి.. తలసరి ఆదాయం పెరగాలి
- కొత్త ఆలోచనలతో అభివృద్ధి దిశగా అడుగులు
- అమరావతితోపాటు పోలవరం నిర్మాణం పూర్తి చేస్తాం
- త్వరలోనే తల్లికి వందనం అందిస్తాం..
- జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- 2047 నాటికి భారతదేశం అగ్రగామిగా ఎదుగుతుంది

మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్టాభ్రివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.

# జమిలి ఎన్నికలు నిర్వహిస్తే జీడీపీ పెరుగుతుంది

**: నిర్మలా సీతారామన్**

**వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి అమలు చేసే ఆలోచన లేదని స్పష్టీకరణ**

**జమిలి నిర్వహిస్తే లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతాయన్న కేంద్ర మంత్రి**

**జమిలిపై కొన్ని పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్) పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం వృద్ధి కనిపిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు ఉంటాయన్న ప్రచారంపై ఆమె స్పందించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఈ మొత్తం ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. మిగతాది 2లో...

# ఆయుధాలు వీడండి

**: మావోయిస్టులకు అమిత్ షా పిలుపు**

- బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా
- 2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా
- ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి



2లో

**వైసిపి ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుకు**

# రంగం సిద్ధం.?



2లో




# దుష్ప్రచారంపై విచారించండి

**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డి సమీక్ష**

**ఏఐ వీడియోలు సృష్టించడాన్ని తీవ్రంగా పరిగణించిన రేవంత్**

**విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశనం**

**ఎన్నో ప్రాజెక్టులు నిర్మించినా పర్యావరణ వివాదం రాలేదన్న అధికారులు**



**హైదరాబాద్, ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్)** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇక్కడి 400 ఎకరాల భూముల్లో చెట్లను నరికివేయడంతో వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వీడియోలు సృష్టించడాన్ని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

మిగతాది 2లో...

# పిఠాపురంలో పల్లెపండుగ

**పిఠాపురంలో నూతన రోడ్లను ప్రారంభించిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు**



2లో

# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం
రజతోత్సవ సభపై నేతలో చర్చల్లో కెసిఆర్



2లో

# 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు
మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి



2లో

# పీ4తో పేదరికాన్ని తరిమేద్దాం

అమరావతి, ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్) : దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు.ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు- ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు- మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం అని చంద్రబాబు తెలిపారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాధం

గజ్వేల్,ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్) :

తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పఃతాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గ్రిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు.

# దుష్ప్రచారంపై విచారించండి

కంచ గచ్చిబౌలి భూముల్లో 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని, ఎన్నడూ వన్యప్రాణులు, పర్యావరణానికి సంబంధించిన వివాదాలు రాలేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏఐ ఫేక్ వీడియోలతో గందరగోళం సృష్టించారని అధికారులు పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టీజీఐఐసీ ఎండీ, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

**బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి**

మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు కూడా నివాళి అర్పించారు.



# పిఠాపురంలో పల్లెపండుగ

**పిఠాపురం ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్) : :** పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా..



టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. మరీ దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

# 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

## మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి

విజయవాడ, ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్) ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనోపాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

## మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన డిసనాయక



న్యూఢిల్లీ, ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్) శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# జమిలి ఎన్నికలు నిర్వహిస్తే జీడీపీ పెరుగుతుంది

పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 4.5 లక్షల కోట్లు అందుతాయని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇది ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు ఈ అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.
2034 తర్వాతే జమిలి ఎన్నికలు ఉంటాయని, ప్రస్తుతం వాటికి పునాది మాత్రమే పడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. జమిలి ఎన్నికలపై ఎన్నోసార్లు చర్చలు జరిగాయని గుర్తు చేశారు. నరేంద్ర మోదీ మాత్రమే ఈ అంశాన్ని తెరపైకి తీసుకురాలేదని, 1960 నుంచి ఈ అంశంపై చర్చ జరుగుతోందని స్పష్టం చేశారు. జమిలిని గుడ్డిగా వ్యతిరేకించేవారు, దాని ప్రయోజనాలు తెలుసుకొని మద్దతిస్తే దేశానికి మేలు జరుగుతుందని నిర్మలా అన్నారు. గతంలో దివంగత కరుణానిధి జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చారని, ఆయన కుమారుడు స్టాలిన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆమె విమర్శించారు.

## ఆయుధాలు వీడండి : మావోయిస్టులకు అమిత్ షా పిలుపు

రాయ్‌పూర్,ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్) : 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు.గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కొంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

# వైసిపి ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధం.?



అమరావతి ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్) :

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఢిల్లీలో ఉన్న ఆయనను అరెస్టు చేసేందుకు ఏపీ సీఐడీ పోలీసులు ఢిల్లీ వెళ్లారు. ఏపీ మద్యం కేసుకు సంబంధించి ఏక్షణమైనా ఆయన్ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.వైసీపీ హయాంలో మద్యం వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతేడాది సెప్టెంబర్ లో సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఇటీవల మిథున్ రెడ్డి, ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే, మిథున్ రెడ్డి పిటిషన్ ను కొట్టివేస్తూ కోర్టు తీర్పునిచ్చింది. విచారణ సమయంలో మద్యం విదానంపై దర్యాప్తు తొలి దశలోనే ఉందని ఏపీ సీఐడీ హైకోర్టుకు తెలిపింది. మిథున్ రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని తెలిపింది. దీంతో ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది.అయితే, తాజాగా.. ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీ వెళ్లాయి. ఎంపీ మిథున్ రెడ్డి,అరెస్టుకు ఢిల్లీలో రంగంలో చేసినట్లు తెలు స్తోంది. ఆయన్ను అరెస్టు చేసి ఏపీకి తీసుకొచ్చే పనిలో సీఐడీ బృందం నిమగ్నమైనట్లు సమాచారం.

# విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు.

**అనుమానితుల ఇళ్ళలో తనిఖీలు. అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి.**

**చట్టవ్యతిరేక కార్యకలపాలకు దూరంగా ఉండండి.**







**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 05(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు.
ఈ సంధర్భంగా శనివారం కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ , ఆర్ముడు పోలీసులు బృందాలుగా ఏర్పడి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.
రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్ మొదలగు ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. వీకర్ సెక్షన్ కాలనీ వీధిలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఎరుకలి నరసింహ వద్ద 20 ప్యాకెట్ల స్టోర్ రైస్ లభించగా కేసు నమోదు కోసం స్వాధీనం చేసుకున్నారు. వాహన పత్రాలు సరిగా లేని 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీకర్ సెక్షన్ కాలనీ సెంటర్ లో ప్రజలతో కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ గారు సమావేశం నిర్వహించారు. ఎవరూ కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీలలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ మదు సుధన్ గౌడ్ , కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కోడుమూరు సిఐ తబ్రేజ్ మరియు కర్నూలు సబ్ డివిజన్ ఎస్ఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

# వారంలో మెగా డీఎస్సీ విడుదల చేయాలి లేదంటే ఆందోళనకు దిగుతాం -డివైఎఫ్ఐ




**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 05 రిపబ్లిక్ న్యూస్**
ఏప్రిల్ మొదటి వారంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయగానే మొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టి ఇప్పటికి 9 నెలలు గడిచిన నోటిఫికేషన్ విడుదల చేయకుండా డీఎస్సీ అభ్యర్థులను మభ్యే పెడుతున్నారని ఆరోపించారు. టెట్ తరువాత డీఎస్సీ అన్నారు ఆ తరువాత ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి వాయిదా వేశా ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్నారు ఇప్పుడేమో మొదటి వారం మెగా డీఎస్సీ అని ఇప్పటికి ముఖ్యమంత్రి స్వయంగా మూడుసార్లు ముచ్చటగా మోసం చేశారని అన్నారు. కావున వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనిపక్షంలో ఏప్రిల్ 8వ తేదీ నుండి ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. 2018 నుండి డీఎస్సీ నోటిఫికేషన్ లేకపోవడంతో అభ్యర్థులు ఏడు సంవత్సరాల నుండి తీవ్రమైన ఆర్థిక మానసిక ఇబ్బందులో ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు రోజుకో మాయ మాటలు చెప్పి గాలిలో మేడలు కట్టడం తప్ప ఇచ్చిన మాట మీద ఉండడం లేదని ఆరోపించారు. డీఎస్సీ అభ్యర్థులందరూ 8వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ ప్రభుత్వాన్ని గద్దతించాలని పిలుపునిచ్చారు.

## 07 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 05:- (రిపబ్లిక్ న్యూస్)**
07 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కర్నూలు ఆసుపత్రిలో అందుబాటులోకి 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 5 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె వ్యాదులకు సంబంధించి పేషెంట్లకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గుండె వ్యాధి విభాగానికి దాదాపు 60 లక్షలు విలువ చేసే 2డి ఎకో కలర్ డాప్లర్ పరికరం తీసుకుని వచ్చామని కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. చిట్టి నరసమ్మ తెలిపారు. ఈపరికరం ద్వారా గుండెకు సంబంధించిన వ్యాదులను నిర్ధారించుకోవచ్చని తెలిపారు. త్వరలో మంత్రి టీజీ. భరత్ ఆధ్వర్యంలో 2డి ఎకో కలర్ డాప్లర్ మిషన్ ను ప్రారంభిస్తామని తెలిపారు. కర్నూలు ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పేషెంట్లకు సైతం వైద్యం అందిస్తున్నామని సుపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గుండె వ్యాది విభాగాధిపతి డాక్టర్. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాబోవు రెండు సంవత్సరాల్లో మరిన్ని అదునాతన వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్. చిట్టి నరసమ్మ,కర్నూలు ఆసుపత్రి సుపరింటెండెంట్డాక్టర్. వెంకటేశ్వర్లు. . గుండె వ్యాది విభాగాధిపతిడాక్టర్. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను సన్మానించిన పాముల కుమార్



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 0 5 (రిపబ్లిక్ న్యూస్) :** బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. నగరంలోని రైల్వే స్టేషన్ రోవిడ్డు కూడలి వద్దనున్న బాబుజగ్జీవన్ రాం విగ్రహానికి జాయింట్ కలెక్టర్ డాక్టర్. నవ్య, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, దస్తగిరి, ఎమ్మార్పీఎస్, యంయస్పీ జిల్లా నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ కళాకారుల రాష్ట్ర నాయకులు రెడ్డిపోగు విజయ్ ను ఎమ్మార్పీఎస్ కర్నూలు టౌన్ ప్రసిడెంట్ పాముల కుమార్ సన్మానించారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 05(రిపబ్లిక్ న్యూస్)**
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి భారత దేశ ఉప ప్రధాని,"బాబు జగ్జీవన్ రామ్" గారి జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని RS రోడ్డు సర్కిల్లో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బడుగుల పెన్నిధి బాబూ జగ్జీవన్‌రామ్

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**





**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్)**
ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే మరో వైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరగని సమరం సాగించిన యోధుడు బాబూ జగ్జీవన్రామ్ అని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దేశానికి ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని, అణగారిన వర్గాల పెన్నిధి, సమతావాది, పరిపాలనాదక్షుడు, స్వాభిమానానికి, కార్యదీక్షకు పోరాటపటిమకు సంస్కర్తగా జగ్జీవన్‌రామ్ ప్రతీకగా నిలిచారని అన్నారు. గాంధీజీ చేపట్టిన సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడని ఆయనను కొనియాడారు. సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్ సభ్యుడిగా, క్యాబినెట్ మంత్రిగా ప్రపంచ రికార్డు సాధించారన్నారు. కాగా అంతకన్నా ముందు స్థానిక శరీన్ నగర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కమిషనర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు రెండో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎంఈ శేషసాయి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, వాజిద్, సిబ్బంది జి.ఎం. శ్రీకాంత్, రాజు, వినోద్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ 4జి నెట్ వర్క్ 6 టవర్లు మంజూరు చేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**:-కురువ.రమేష్(ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్)**




**పాములపాడు ఏప్రిల్ 5 రిపబ్లిక్ న్యూస్:-**
గ్రామీణ ప్రాంతాలకు సెల్ టవర్ సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు 4 జి నెట్ వర్క్ బి ఎస్ ఎన్ ఎల్ కొత్త 6 టవర్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంజూరు చేయించారు.
శనివారం నందికొట్కూరులోని, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ టెలికామ్ సంస్థ బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ.రమేష్, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావు లు నంద్యాల ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషితో 6 బి ఎస్ ఎన్ ఎల్ 4జి టవర్లు మంజూరు అయ్యాయని తెలిపారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ కె.రమేష్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారంతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో 6 బిఎస్ఎన్ఎల్ 4 జి టవర్లు మంజూరు అయినట్లు వివరించారు. నందికొట్కూరు, ఆత్మకూరు నియోజకవర్గాలలో ఎన్నికల సమయంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలు సరైన నెట్వర్క్ టవర్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారని, నేను ఎంపీగా గెలిచిన వెంటనే మీ సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానని ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇవ్వడం, వాటిని మంజూరు కూడా చేయించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మా ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరికి మా గ్రామాల ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నామని ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ కురువ.రమేష్, మాజీ జెడ్పిటిసి నాగేశ్వరావు లు చెప్పారు. బి ఎస్ ఎన్ ఎల్ 4జి నెట్ వర్క్- 6 టవర్లు గ్రామీణ ప్రాంతాలకు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు. మిడుతూరు మండలంలోని, దేవనూరు గ్రామంలో- 1 , రోళ్ళపాడు గ్రామంలో- 1, జలకనూరు గ్రామంలో- 1, కొత్తపల్లి మండలంలోని, ఎర్రమఠం గ్రామంలో- 1, అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలో- 2 టవర్లు మంజూరు అయ్యాయని వారు వివరించారు. ఈ టవర్ల నిర్మాణం 6, 7 నెలలలో పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఎంపీ- డాక్టర్ బైరెడ్డి శబరి చేయించారన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతి.. మాజీ ఎంపీపై కేసు నమోదు

**పాస్టర్ ప్రవీణ్ పగడాల గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి**

**ఆయన మృతిపై అనుమానం వ్యక్తం చేసిన క్రిస్టియన్ సంఘాలు**

**ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని పోలీసులకు సీఎం చంద్రబాబు ఆదేశం**

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ఈ క్రమంలో పాస్టర్ మృతిపై మాజీ ఎంపీ హర్ష కుమార్ సంచలన ఆరోపణలు**





అమరావతి, ఏప్రిల్ 05-(రిపబ్లిక్ న్యూస్)
పాస్టర్ ప్రవీణ్ పగడాల గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే, క్రిస్టియన్ సంఘాలు ఆయన మృతిపై అనుమానం వ్యక్తం చేశాయి. ఎవరో ప్రవీణ్‌ను చంపేసి ఉంటారని, నిందితులను పోలీసులు పట్టుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ వ్యవహారంపై స్పందించిన సీఎం చంద్రబాబు సమగ్ర విచారణ జరిపి, నిజనిజాలు తేల్చాలని పోలీసులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.
ఈ క్రమంలో మాజీ ఎంపీ హర్ష కుమార్... పాస్టర్ ప్రవీణ్ మృతిపై సంచలన ఆరోపణలు చేశారు. ఆయనను ఎక్కడో చంపేసి, రోడ్డు పక్కన విసిరేయడం ద్వారా రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్నారు. పోలీసులు ఈ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనికి సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు.
మాజీ ఎంపీ వ్యాఖ్యలపై స్పందించిన పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలతో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, హర్ష కుమార్ పోలీసుల విచారణకు హాజరుకాలేదు. పైగా మరోసారి అవే వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.
దాంతో పోలీసులు ఇవాళ ఆయనపై కేసు నమోదు చేశారు. పాస్టర్ మృతి కేసులో తప్పుడు ఆరోపణలు చేశారంటూ మాజీ ఎంపీపై బీఎన్ఎస్ సెక్షన్ 196, 197 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసులపై హర్ష కుమార్ స్పందిస్తూ, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించారు.

# వక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం...

### జిల్లా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ ఇలియాస్ ఖాన్.



**వెలుగోడు ఏప్రిల్ 5 రిపబ్లిక్ న్యూస్**

దేశంలోని ముస్లిం మైనారిటీల మనోభావాలను దెబ్బతీసే వక్స్ బోర్డ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఉమ్మడి కర్నూలు జిల్లా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ ఇలియాస్ ఖాన్ అన్నారు. శుక్రవారం నాడు పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దేశంలో 25 కోట్ల ముస్లింలతో పాటు లౌకికవాదులు, ప్రజాస్వామ్య వాదులు వక్స్ బోర్డ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ ఎన్డీఏ దాని మిత్రపక్షాలు ఆ బిల్లుకు మద్దతు ఇచ్చి ముస్లిం ప్రజలను మోసగించాయన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం ప్రజల పక్షపాతి అని చెప్పుకుంటూనే ముస్లిం వర్గాలు వ్యతిరేకిస్తున్న బిల్లును మద్దతు పలికి రాష్ట్ర ముస్లిం మైనార్టీలను మోసగించారన్నారు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వక్స్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలోని ఎన్డీఏ వ్యతిరేక రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీలో ఉన్న ముస్లిం మైనారిటీలు, ముస్లిం మైనార్టీల రాజ్యాంగ హక్కులను కాపాడే వారైతే తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన కోరారు.రాష్ట్రంలో ఓ విధంగా, ఢిల్లీలో ఇంకో విధంగా మాట్లాడే చంద్రబాబునాయుడును రాష్ట్ర ప్రజలు నమ్మరాదు అన్నారు.అమలుకు చేతకాని పథకాలను రాష్ట్ర ప్రజలకు ఎరగా చూపి అధికారాన్ని దక్కించుకొని వాటిని అమలు చేయక రాష్ట్ర ప్రజలు మోసగించారన్నారు.విద్య ,వైద్య రంగాలకు నిధులను మంజూరు చేయక పేద విద్యార్థుల ,ప్రజలను ఇబ్బందుల పాలు చేశారన్నారు.ఇప్పటికైనా అ ప్రజాస్వామిక వక్స్ బోర్డ్ బిల్లును వ్యతిరేకించవలసిన బాధ్యత దేశంలోని లౌకిక, ప్రజాస్వామ్య, ముస్లిం మైనార్టీ వర్గాల పైన ఉందన్నారు. ఈ పత్రిక ప్రకటనలో వైసిపి నాయకులు షంషీర్ అలీ, ముర్తుజావలి మొహమ్మద్ ఖాన్, సాదిక్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి

### -మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్






**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 05(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులకు చిన్నప్పటినుంచే క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు శ్రీ లక్ష్మీ విద్యా సంస్థల గ్రాడ్యుయేషన్ డే మరియు పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలకు విద్యతోపాటు, సంప్రదాయ విలువలను నేర్పిస్తూ, భావితరాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలంలో కాలానికి అనుగుణంగా అన్ని రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని, వాటిని అందుపుచ్చుకునేందుకు విద్యార్థులు చిన్నప్పటినుంచే అన్ని రంగాల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఒకప్పుడు కర్నూలు నగరం ఎంతగానో వెనుకబడి ఉండేదని అయినప్పటికీ విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తూ, విద్యకు కర్నూల్ నగరం ఒక ప్రత్యేకతగా నిలిచిందన్నారు. శ్రీ లక్ష్మీ విద్యా సంస్థలు ఏర్పాట అయినప్పటి నుంచి మంచి విద్యను అందిస్తూ సమాజ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని టీజీ వెంకటేష్ అన్నారు. కొత్తగా వచ్చినటువంటి మేనేజ్మెంట్ కూడా అదేవిధంగా పనిచేస్తూ విశేష అనుభవంతో ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్నటువంటి మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వాటిని ఇక్కడి విద్యార్థులకు అందజేసేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ పిల్లలకు ఆదర్శంగా ఉండాలని టీజీ వెంకటేష్ కోరారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా సందర్భంగా చిన్నారులకు టీజీ వెంకటేష్ క్విజ్ నిర్వహించి పిల్లలకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో దీపకాంత్, శేషన్న, మాధవి లత, అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆదిలాబాద్ రిక్షా కాలనీలో
# సీతారామ కళ్యాణ మహోత్సవం

**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):-**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రీక్షా కాలనీలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా గత సంవత్సరం రిక్షా కాలనీ చెందిన గుల్చెట్టి సుభద్రవాయి స్వర్గీయ గుల్చెట్టి హనుమాన్లు పేరిట సుభద్ర భాయి సీతారాము ఆలయ నిర్మాణం కోసం 21 లక్షల రూపాయలు స్థలాన్ని 1,50,000 తో దత్తాత్రేయ విగ్రహం శివలింగ నంది విగ్రహము సుమారు మొత్తం కలిపి 25 లక్షలు రూపాయలు ఆలయ నిర్మాణం కోసం వేచించడం జరిగింది ఆమెతో పాటు కాలనీ వాసులు ఆలయ కమిటీ సభ్యులు అందరు కలిసి సుమారు 50 లక్షల రూపాయల వరకు ఆలయ నిర్మాణం కొరకు ఖర్చు చేసి ఆలయాన్ని నిర్మించడం జరిగింది స్వస్థ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర చైత్రమాస శుక్లపక్షం ఆదివారము రోజూ మధ్యాహ్నము12.5నిమిషాలకు పుష్యమి నక్షత్ర మిధున లగ్న యందు వరుడురఘు వంశద్ధములు అయోధ్య నగరపతి శ్రీ శ్రీ దశరథ మహారాజు గారి ప్రథమ పుత్రుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపుడు అయినా చిరసాల శ్రీ రామచంద్రస్వామి వధువు.నిమి వంశోద్భవులు.మిథిలా నగరాధిపతి.శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు గారి పుత్రిక అయోనిజ శ్రీ మహాలక్ష్మిస్వరూపిణి అయిన శిరసాల సౌభాగ్యవతి శ్రీ సీతామాలక్ష్మి గారితో కళ్యాణ మహోత్సవ వేడుక



జరుపుకున్నందుకు వశిష్ట శతానంద మహర్షుల సంకల్పమైనది కావున సమస్త పట్టణవాసులు సంజయ్ నగర్ రీక్షా కాలనీ టెలర్ కాలనీ సమస్త ఆదిలాబాద్ పట్టణ బాంధవులు భక్తులు చిన్నా పెద్దలు సకుటుంబ సమేతంగా స పరివార సమేతంగా విచ్చేసి సీతారాముల వారి ఆశీస్సులను పొందవలెనని మా స హృదయ రిక్షా



కాలనీవాసుల ప్రార్ధన కళ్యాణ వేదిక శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం రిక్షా కాలనీ ఆదిలాబాద్ ఆహ్వానించువారు సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ రీక్షా కాలనీవాసులు కళ్యాణ మహోత్సవం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ రిక్షా కాలనీ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# కోర్టుల నందు శిక్షలు పడేవిధంగా ప్రతి ఒక్కరు పని చేయాలి

### కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.

ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):– కోర్టుల నందు నేరస్తులకు సరైన సమయంలో సరైన శిక్ష పడే విధంగా ప్రతి ఒక్క కోర్టు డ్యూటీ అధికారి పని చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా గల కోర్టు డ్యూటీ అధికారులు మరియు లైసెన్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎఫ్ ఐ ఆర్ నమోదు అయిన సందర్భం నుండి కేసు పూర్తి అయ్యేవరకు ప్రతి ఒక్క అంశాన్ని కోర్టు డ్యూటీ అధికారులు పరిశీలించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా కోర్టుల నందు పెండింగ్లో ఉన్న నేరస్థుల సమస్యను అన్నింటిని తీసుకొని వారికి అందజేయాలని తెలిపారు, ఎవరైనా నేరస్తులు కావాలని కోర్టులను గైర్హాజరైతే వారిపై బేలబుల్ వారెంట్లను మంజూరు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. కోర్టులను పెండింగ్లో ఉన్న అన్ని ఎంబిడబ్ల్యు వారెంట్లను తీసుకొని వాటిని ఎగ్జిక్యూట్ చేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్క గ్రీవ్ కేసు నందు సమర్పించేటటువంటి షూరిటీలను పరిశీలించాలని,





వారికి ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎలాంటి ఫేక్ షూరిటీలను సమర్పించకుండా చూడాలన్నారు. కోర్టులలో ఉన్న ప్రతి ఒక్క కేసు లో నిందితులకు శిక్షలు పడినప్పుడు సమాజం మంచి వైపు మార్పు సంభవిస్తుందని తెలియజేశారు దానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కోర్టు డ్యూటీ అధికారి ఒక చక్కటి క్యాలెండర్ డైరీ ని ఏర్పాటు చేసుకొని అందులో వివరాలను పొందుపరచుకోవాలని సూచించారు. ఎలాంటి ఫైల్ అయినా పోలీస్ స్టేషన్ నుండి స్వీకరించినప్పుడు సంబంధిత పోలీసు అధికారి ద్వారా ధ్రువీకరణ పత్రాన్ని ఇరువైపులా తీసుకునే విధంగా చూసుకోవాలన్నారు. న్యాయవాదులతో వ్యక్తిగతంగా ఎలాంటి సంబంధాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు సరైన నగదు బహుమతి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. కోర్టు ప్రాపర్టీలను సక్రమంగా భద్రపరచాలని ఎలాంటి వస్తువునైనా పడగొట్టిన యెడల దాని ప్రభావాన్ని స్వీకరించాలని సూచించారు. కోర్టులలో సాక్షుల వాంగ్మూలం నమోదు సందర్భంలో సరైన విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సిహెచ్ నాగేందర్, సిఐ పండే రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, ఎస్సై బాకీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు గోపి, విజయ్,కోర్టు లైసెన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మూర్తీభవించిన ధర్మస్వరూపుడు
# శ్రీరామచంద్రుడు.

### నేడు శ్రీరామనవమి

అమరావతి, ఏప్రిల్ 05–(రిపబ్లిక్ న్యూస్) : రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు,



నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷–థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్ధించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.

**యువత అభివృద్ధి మహనీయుల బాటలో నడిచినప్పుడే సాధ్యం.**

**అత్యధిక సమయం కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.**

**118 వ జయంతి ని డిపిఓ కార్యాలయంలో నిర్వహణ.**

**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మహెూన్నతమైనవి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):-**
ఆదిలాబాద్ జిల్లా స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా పోలీసు సిబ్బంది సమక్షంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. తదుపరి డిఎస్పీలు, జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయ సిబ్బంది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అణగారిన వర్గాలకు అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. యువత అభివృద్ధి మహనీయుల బాటలో నడిచినప్పుడే సాధ్యమవుతుందని తెలియజేశారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ రాజ్యాంగ రచనలో మరియు రాజ్యాంగం లో అనగారిన వర్గాల అభివృద్ధికి కీలక మార్పులు సంభవించినప్పుడు తన వంతు ముఖ్యపాత్ర పోషించడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్ర మంత్రులుగా ఉన్న సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన సందర్భంలో గ్రీన్ రెవల్యూషన్ నిర్వహించిన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఇండోపాక్ యుద్ధం సందర్భంలో దేశ రక్షణ శాఖ మంత్రిగా ఉండి భారతదేశ విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించారు అని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అత్యధిక సమయం కేంద్ర మంత్రిగా పనిచేసి తన వంతు ముఖ్యపాత్రను పోషిస్తూ ప్రజలకు మంచి సేవలు అందించడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, డిపిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జొన్నల కొనుగోలు ప్రారంభం ఇంకెప్పుడు.

**సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్.**

**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):-**
ఆదిలాబాద్ జిల్లాలో జొన్న పంట సాగువిస్తీర్ణం ఏడాదికేడాది పెరుగువస్తుంది. గత సంవత్సరం పోల్చుకుంటే జొన్న పంట సాగువిస్తీర్ణం 71వేల 300 ఎకరాలలో పంట పండిస్తే ఈ సంవత్సరం 79 వేల ఎకరాల వరకు జొన్న పంట సాగు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ ఇచ్చిన రిఫోర్ట్ ఆధారంగానే , అతి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వస్తుందని ఒక ఎకరాకి 15 క్వింటాల్ నుండి 20 క్వింటాల్ వరకు దిగుబడి వస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుండడంతో గత నాలుగు సంవత్సరాల నుండి రైతులు జె యాసంగిలో జొన్నపంట సాగుకు మొగ్గుచూపుతున్నారని రైతులు పండించిన జొన్న పంటని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియపరచడం జరిగింది.ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో జొన్న పంట దాదాపుగా హార్వెస్టర్ల సహాయంతో జొన్న పంట తీయడం 70 శాతం వరకు కోతలు కోశారని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు పండించిన పంట నిల్వకు ఇండ్ల ఎదుట, పంట చెండ్లలో, ఖాళీగా ఉన్న స్థలములో నిల్వ చేస్తున్నారని మరి కొందరికీ స్థలం లేకపోవడంతో ఇండ్లను షెడ్లను అద్దెకు తీసుకొని పంట నిల్వ చేస్తుంటే, మరికొంతమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు ఇతర కారణాలతో ప్రయివేటు వ్యాపారులకు అతి తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఒక క్వింటాల్ కి 500 నుండి 600 రూపాయల వరకు నష్టపోతున్నారని సంగెపు బొర్రన్న అన్నారు. గత రెండు మూడు రోజుల క్రితం వర్షం పడడంతో జొన్న పంట కొంతవరకు తడిసిపోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి త్వరగా జొన్న పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. ఇందులో పాల్గొన్న రైతులు నాగోరావ్, విట్టల్, రవీందర్, భీంరావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్క పోలీసు కు క్రమశిక్షణ తప్పనిసరి.

**పరేడ్ వల్ల క్రమశిక్షణ, ఆరోగ్యం అభివృద్ధి.**

**ప్రతి శనివారం పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహణ.**

**సిబ్బంది కి వారాంతపు సెలవు అమలు చేయాలి.**

**పరేడ్ మానసిక ఉల్లాసం, సిబ్బంది మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుంది.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):-**
సిబ్బంది మధ్య సత్సంబంధాలు మెరుగుపరచడానికి ప్రతి వారం శనివారం రోజున స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహించబడుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఈరోజు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన పరేడ్ లో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొదటగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి జిల్లా ఎస్పీ గారికి గౌరవ వందనాన్ని సమర్పించి, పరేడ్ ను ప్రారంభించారు. 9 ప్లాటోన్ లతో కూడిన పరేడ్ విడతలవారీగా జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరేడ్ వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. పోలీసు సిబ్బంది మధ్య ఒకరి పట్ల ఒకరికి గౌరవం, సత్సంబంధాలు మెరుగుపడతాయని తెలియజేశారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి పోలీసు క్రమశిక్షణ అనేది మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరికి పోలీసు క్రమశిక్షణ అనేది ముఖ్యమైనదని తెలియజేశారు. సిబ్బంది కి ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని దానిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి పోలీస్ స్టేషన్ల వారిగా వారాంతపు సెలవును అమలు చేయాలని సూచించారు. సిబ్బంది అనవసరంగా విధులకు గైర్హాజరు కాకుండా ఉండాలని సూచించారు. క్రమశిక్షణ తప్పిన ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# నూతన నియామకం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05 ( రిపబ్లిక్ న్యూస్)**
అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ సూచన మేరకు కోరుట్ల మండల యాదవ మహాసభ యువజన విభాగం మండల అధ్యక్షుడిగా బినవేని రంజిత్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అంగా మహేష్ యాదవ్ ను, కోరుట్ల పట్టణ అధ్యక్షుడి గా రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్ యాదవ్ లను నియమిస్తూ అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గడేల రాజు యాదవ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు రెబ్బాస్ మధు యాదవ్, కసాడి గంగాధర్ యాదవ్, రామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



# సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం

**- ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05( రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం గొల్లపెల్లి, ఎండపల్లి మండల కేంద్రాల్లోని రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయా మండలాల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించడం చారిత్రాత్మకమని, భారతదేశంలోనే రేషన్ కార్డు దారులకు మొట్టమొదటగా సన్న బియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టిన ఘనత తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు అనంతరం డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్, గొల్లపలి మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, భీమ సంతోష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్, ఎండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మంతెన నర్సయ్య, గోల్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# థాబాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**థాబా ఓనర్లు నిర్వాహకులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):-**
ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారిపై మరియు అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న థాబాల నిర్వాహకులు మరియు ఓనర్లతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్థానిక గుడిహత్నూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని కఠినంగా తెలియజేశారు. అనగా ముఖ్యంగా ధాబాలలో మద్యం సేవించడం మద్యం అమ్మకం దాంజాయి మాదకద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తూ, థాబాలను తాత్కాలికంగా సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దాబాలలో మద్యం సేవించడం వల్ల వాహన ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం పెరుగుతుందని ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్క దాబాలను కూడిన మంచి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కెమెరాలలో థాబాలలో వస్తున్న వారు వెళ్తున్నవారు థాబా పరిసర ప్రాంతాలు హైవే లాంటి ప్రదేశాలు పూర్తిగా నిక్షిప్తమయ్యే విధంగా చూసుకోవాలన్నారు. థాబాకు వచ్చే ప్రతి వాహనం దాబా యొక్క పార్కింగ్ స్థలాలలో మాత్రమే వేచి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై దాబాలకు వచ్చే వాహనాలు పార్కింగ్ చేయరాదని తెలియజేశారు. థాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు నేరస్తులు పాల్పడే విషయాలను మాట్లాడిన, ఆయుధాలు కనిపించిన, గంజాయి మాదకద్రవ్యాలు వంటి వాటి సమాచారం ఉన్న పోలీసు లకు సమాచారం అందించాలని వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. డాబాలలో పనిచేసే ప్రతి ఒక్క వ్యక్తి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఉండాలని వారి వేలిముద్రలను సంబంధిత పోలీస్ స్టేషన్లో నమోదు చేయాలని సూచించారు. నిజాయితీతో పనిచేసి సక్రమమార్గంలో సంపాదించుకోవాలని జిల్లా ఎస్పీ దాబా నిర్వాకులకు సూచించారు. దాబాలలో పనిచేసే వ్యక్తులపై ఎలాంటి మునుపటి కేసులు నమోదు అయి ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జాగ్రత్తలు వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఏఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ సిహెచ్ నాగేందర్, సిఐలు డి సాయినాథ్,కే ఫణి ధర్, వెంకటేశ్వరరావు, భీమేష్, ఎస్ఐలు మహేందర్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు థాబా నిర్వాహకులు ఓనర్లు పాల్గొన్నారు.





# సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రాం జయంతి వేడుకలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ఆల్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత 4వ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రాం 118 జయంతి వేడుకలనుశనివారం సంఘ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగజ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 9మంది నిరుపేదలకు గొడుగులు, పాదరక్షలు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ, 1991 లో భారత ప్రభుత్వం తపాల బిళ్ళ మీద బాబు జగ్జీవన్ రాం ఫోటో పెట్టి గౌరవించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్ రావు,నాయకులు ఎం.డి.ఇక్బాల్,యాకూబ్ హుస్సేన్,సింగం గంగాధర్,పుప్పాల నర్సింగరావు, కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,జిల్లా,డివిజన్,మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం...

## గొంతెండుతున్న పల్లెలు



**మిషన్ భగీరథ నీరు సరిపోక వ్యవసాయ భోరు బావుల నుంచి తెచ్చుకుంటున్న మహిళలు.**

**బజార్ హాత్నూర్ మండల భోస్ర గ్రామం లో నీటి ఎద్దడి**

**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 (రిపబ్లిక్ న్యూస్):-**
తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. వేసవి ప్రారంభంలోనే తాగునీటి కటకట తీవ్రమవుతున్నది. గుక్కెడు మంచినీరు కోసం జనం నానాపాట్లు పడుతున్నారు. ఇక ఏప్రిల్,మే నెలల్లో నీటి ఎద్దడిని ఎలా ఎదుర్కోవాలన్న ఆందోళన వ్యక్తమవుతున్నరు.
భోస్ర గ్రామం లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని మాజీ ఎంపిటిసి సొంటకే గజానంద్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. భోస్ర గ్రామం లొ ఉన్న బావి మరమతు చేయాలనీ ఎన్ని సార్లు , సమాచారం ఇచ్చినా మరమ్మతులు చేయించడం లేదని ఎంపిటిసి గజానంద్ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి సొంటకే గజానంద్ కోరుతున్నారు. ఈ విషయమై బజార్ హత్నూర్ ఎంపీడీవో శ్రీనివాస్ సార్ చేపిన్న వచ్చి పోటోలు తీసి పోతున్నారు తప్ప చేసిది ఏమి లేదు అన్నారు. ఉన్న బావి పాడైందని వెంటనే పాలన అధికారి గారికి మాట్లాడి SDF నిధుల ద్వారా మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరాము చేయాలన్నారు.
గ్రామంలో తాగునీటి కోసం రూ.లక్షలు వెచ్చించి నీటి ట్యాంకులు నిర్మించినా.. అవి ఏ మాత్రం ఉపయోగపడడం లేదు. అధికారులు మిషన్ భగీరథ నీరు అందిస్తామని చెప్పినా ఇంటింటికీ రావడం లేదు. ఒకవేళ వచ్చిన అది కూడా ఐదు లేదా ఆరు బిందెలు మాత్రమేనని భోస్ర గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.
ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కళ్ళు తెరిచి వెంటనే నీటి సమస్య పరిష్కరించక పోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని గ్రామస్థులు తెలిపారు.





# సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలోని రేషన్ దుకాణంలో వెల్గటూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రారంభించడం హర్షనీయమని, సన్న బియ్యం పంపిణీ తో ప్రతి పేదవారి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఏఎంసీ చైర్మన్ గోపిక పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల కొమురయ్య యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ పల్లికొండ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాటి దేవేందర్ రెడ్డి, బోరకుంట రాజయ్య, పర్వతి సాయి గౌడ్, తనుగుల ఎల్లయ్య, పాక రవీందర్, ఆరెల్లి శ్రీహరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు షేర్ చేసిననేషనల్ క్రష్



అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఏంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.



# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం : హృతిక్‌రోషన్

యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. "నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న" అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు. గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.





# చెన్నై బ్యూటీ నాట్ ఇంట్రెస్టెడ్..!

రెండు దశాబ్దాల కెరీర్ లో తన సినిమాలతో అదరగొట్టిన చెన్నై చిన్నది త్రిష ఇప్పటికీ తన మార్క్ నటనతో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా కోలీవుడ్ లో త్రిష ఇప్పటికీ స్టార్ మేనియా కొనసాగిస్తుంది. మధ్యలో కెరీర్ కాస్త డ్రాప్ అయినా కూడా మళ్లీ ఊపందుకుంది. ఐతే త్రిషకు తెలుగులో కూడా క్రేజీ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక్కడ కూడా స్టార్స్ తో అమ్మడు నటించింది. దాదాపు టాలీవుడ్ స్టార్ హీరోలందరితో జత కట్టిన త్రిష కొన్నాళ్ల పాటు తెలుగు సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం అమ్మడు మళ్లీ మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న విశ్వంభర సినిమాతో వస్తుంది. ఈ సినిమాలో త్రిష లుక్స్ ఇంకా ఆమె పాత్ర ఇంప్రెస్ చేస్తుందని తెలుస్తుంది. ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ త్రిష తెలుగులో చేస్తున్న సినిమా కాబట్టి విశ్వంభర మీద మంచి బజ్ ఏర్పడింది. ఐతే తెలుగులో చాలా కాలం తర్వాత సినిమా చేస్తున్న త్రిషకు ఇక్కడ వరుస ఆఫర్లు వస్తున్నాయట. త్రిషకు ఈమధ్యనే ఒక స్టార్ హీరో సినిమా ఆఫర్ వచ్చిందట. ఐతే ఆ ఆఫర్ ని మాత్రం త్రిష కాదనేసిందని తెలుస్తుంది. కారణాలు ఏంటన్నది తెలియదు కానీ త్రిష ఆ బిగ్ ఆఫర్ ని రిజెక్ట్ చేసిందట. ఐతే డేట్స్ క్లాష్ వల్లే త్రిష తెలుగు సినిమా ఆఫర్ కాదన్నది అని అంటున్నా దానికి రీజన్స్ వేరే ఉన్నాయని అంటున్నారు. తమిళ్ లో ఇప్పటికీ తన స్టార్ మేనియా కొనసాగిస్తున్న త్రిష తెలుగు నుంచి తక్కువ అవకాశాలే వస్తున్నాయి. విశ్వంభర పూర్తి కాగానే త్రిషకు ఇక్కడ నుంచి కూడా క్రేజీ ఆఫర్స్ వచ్చేలా ఉన్నాయి. ఐతే ఇదివరకులా టాలీవుడ్ సినిమాల మీద త్రిష అంత ఆసక్తి చూపించట్లేదని టాక్. కమర్షియల్ సినిమాలు కాకుండా తన సీనియారిటీకి తగినట్టుగా కాస్త కథా బలం ఉన్న సినిమాలు ఇంకా కుదిరితే ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేయాలని చూస్తుంది త్రిష. అందుకే టాలీవుడ్ నుంచి వస్తున్న సినిమా అవకాశాలను కాదంటుందని తెలుస్తుంది. త్రిషని వరుస తెలుగు సినిమాల్లో చూడాలని ఇక్కడ ఫ్యాన్స్ ఆశిస్తున్నా అమ్మడు మాత్రం నో ఛాన్స్ అనేస్తుంది. మరి విశ్వంభర తర్వాత త్రిషని మెప్పించే కథ ఏది అవుతుంది అన్నది చూడాలి.

# సింహానికి పాస్‌పోర్టు ఇచ్చిన రాజమౌళి



గత కొన్నిరోజులుగా షూటింగ్‌తో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు తాజాగా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కి వెళ్లాడు. రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని తిరిగిఇవ్వడంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు ప్రిన్స్. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని లాక్కొని ఎటు వెళ్లకుండా చేసినట్లు ఒక వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వీడియో కూడా అప్పుడు పాపులర్‌గా మారింది. అయితే ఆ వీడియోకు తాజాగా కౌంటర్ ఇచ్చాడు మహేశ్ బాబు. నా పాస్‌పోర్ట్ నాకు వచ్చినట్లు ఒక వీడియోను విడుదల చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# సీఎం రేవంత్ రెడ్డికి బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం రిక్వెస్ట్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) సమీపంలోని కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిలో చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలపై బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను నిలిపివేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. హైదరాబాద్‌కు ఆక్సిజన్ అందిస్తున్న 400 ఎకరాల అడవిలో ఎన్నో వణ్యప్రాణులు ఉన్నాయని, వేలాది చెట్లను కొట్టి వాటికి గూడు లేకుండా చేయొద్దని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా జాన్ అబ్రహం అభ్యర్థించారు. "గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, నగరానికి ఆక్సిజన్ ఆకుపచ్చని అటవీ, దశాబ్దాలుగా అనేక రకాల రక్షిత వన్యప్రాణులకు నివాసంగా పనిచేస్తున్న కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల చెట్లు/అడవులను నరికివేసే ప్రణాళికను రద్దు చేయాలని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. చెట్లను నరికివేయడం వల్ల వన్యప్రాణులకు ఇల్లు లేకుండా పోతుంది. మనిషి-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రమవుతుంది. దయచేసి దీన్ని ఆపండి" అని నటుడు ఎక్స్‌లో చేతులు జోడించి ఎమోజితో పోస్ట్ చేశారు. ఇక ఇప్పటికే ఈ వివాదంపై పలువురు టాలీవుడ్ నటీనటులు కూడా స్పందించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తుది ఆదేశాలు జారీ చేసే వరకు ఈ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టకూడదని స్పష్టం చేసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం ఏమిటని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ఫోర్బ్స్ 2025 బిలియనీర్ల జాబితాలో ఏకైక సినీదిగ్గజం



ఫోర్బ్స్ 2025 బిలియనీర్ల జాబితాలో బాలీవుడ్ నిర్మాత, మీడియా దిగ్గజం రోనీ స్క్రూవాలా ఫోర్బ్స్ 2025 బిలియనీర్స్ జాబితాలో చోటు సంపాదించారు. బాలీవుడ్ నుంచి ఈ ఘనత సాధించిన మొదటి ప్రముఖుడు ఆయన. 1.5 బిలియన్ల డాలర్ల నికర ఆస్తులతో రోనీ స్క్రూవాలా... భారతీయ వినోద పరిశ్రమ నుంచి బిలియనీర్ క్లబ్ లో చేరిన ఏకైక సినీనిర్మాతగా, వ్యవస్థాపకుడిగా చరిత్ర సృష్టించారు. ముగ్గురు దిగ్గజాలైన ఖాన్‌ల త్రయం నికర ఆస్తులన్నిటినీ రోనీ అధిగమించాడు. షారుఖ్ ఖాన్ నికర ఆస్తి 770 మిలియన్ డాలర్లు, సల్మాన్ ఖాన్ నికర ఆస్తి 390 మిలియన్ డాలర్లు.. ఆమిర్ ఖాన్ నికర ఆస్తి 220 మిలియన్ డాలర్లు కలుపుకున్నా..ఈ మొత్తం సంపద 1.38 బిలియన్ డాలర్లు మాత్రమే. అంతకుమించి రోనీ స్క్రూవాలా కూడగట్టారు. సినిమాలు, ఎంటర్ టైన్ మెంట్ సహా విభిన్న వ్యవస్థాపక రంగంలో రాణిస్తే ఎలాంటి ఫలితం సాధించగలరో రోనీ ఎదుగుదల చెబుతోంది. ఒక రకంగా వినోద రంగంలో భారీ ఎదుగుదలకు ఆస్కారం ఉందనే అంశాన్ని ఇది గుర్తు చేస్తోంది. ఇప్పటికే బాలీవుడ్ టాలీవుడ్ కోలీవుడ్ లో వందల కోట్ల ఆస్తులు ఉన్న స్థితిమంతులు ఉన్నారు. వీరంతా వ్యవస్థాపక- వినోద రంగాల్లో ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నందున మునుముందు ఇండియాలో బిలియనీర్లు ఇంకా పెరిగే అవకాశం ఉంది.

# ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి**

**ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**




నంద్యాల ప్రతినిధి, ఏప్రిల్ 05, రిపబ్లిక్ న్యూస్ :- పేదరికంలో పుట్టి మహోన్నత స్థాయికి ఎదిగి దేశానికి ఉప ప్రధానిగా డా. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో పాటు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మునిసిపల్ ఛైర్పర్సన్ మాబున్నిసా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అన్ని దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





అనంతరం విక్టోరియా రీడింగ్ రూమ్ ఆవరణలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశానికీ ఉప ప్రధానిగా డా. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎనలేనివని ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. అప్పటి చట్టాలు, వివక్ష లేని సమసమాజం ఏర్పాటు చేసిన మహనీయులు బాబుజగ్జీవన్ రామ్ అన్నారు. డా బి.ఆర్ అంబేద్కర్ కూడ ఒక దళితులకే కాదు మనందరికీ నాయకులన్నారు. ప్రధాన కేంద్రంలో మంచి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు సేవలు అందించే దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డు ఇచ్చేందుకు అన్ని సంఘాల నాయకులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ భరత జాతి సమగ్రతకు, జాతి, మతం, కులం, వర్గం అనేది ఉండకుండా దేశ అభివృద్ధిపై ప్రతి పౌరునికి బాధ్యత ఉండాలన్నది డా. బాబు జగ్జీవన్ రామ్ తపన అన్నారు. ఈ విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కలెక్టర్ కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో భారత దేశపు ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇండోపాక్ విప్లవంలో కీలకపాత్ర పోషించారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవం, కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికుల సంక్షేమం, రైల్వే, రవాణా మంత్రులుగా ఎన్నో పదవులు అలంకరించి ప్రజలకు అత్యంత ఉపయోగపడే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారని కలెక్టర్ తెలిపారు. దేశ అభివృద్ధికి అవసరమయ్యే ఒక వ్యవస్థను పటిష్టం చేశారన్నారు. ఆయా సంస్కరణలు ఈనాటికి అవలంబిస్తున్నామంటే ఎంత గట్టి పునాదులు వేశారో నేటి విద్యార్థులు అందరూ అర్థం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అన్ని రంగాలలో ఉన్నతమైన వ్యక్తులుగా రాణించాలంటే చదువే మూలమని విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు సమాజ అభివృద్ధికి ఉపయోగపడాలన్నారు. ఈ నెలలో బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, బి.ఆర్. అంబేద్కర్ మహోన్నత వ్యక్తుల జయంతులను జరుపుకుంటున్నామని వారి స్ఫూర్తిదాయమైన ఆశయాలను ఆచరణలో పెట్టి భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు , దళిత , ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రామ్ తెలంగాణా వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రా మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి





**హైదరాబాద్ ఏప్రిల్ 5 (రిపబ్లిక్ న్యూస్) :** నగరంలో శనివారం 117 వ భారత ఉప ప్రధాని దివంగత బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగ్ జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా రాష్ట్ర మంత్రులు దామోదరం రాజ నర్సింహా, పొన్నం ప్రభాకర్ లతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి కూడా పూలమాల వేసి నివాళులు అర్పించారు. లబ్బి వెంకటస్వామి తెలంగాణ లో పాల్గొనడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బాబు జగజీవన్ రామ్ సేవలను కొనియాడారు. దళితుల అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయుడని, అణగారిన వర్గాల అభ్యున్నతి కి పాటు పడిన పోరాట యోధుడు అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన 50 ఏళ్ల జీవితంలో 30 ఏళ్ల పాటు కేంద్ర స్థాయిలో ఉన్నత పదవులు పొందారని, కార్మిక శాఖ మంత్రి గా, రక్షణ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, రవాణా మరియు కమ్యూనికేషన్ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, ఫుడ్ అండ్ అగ్రికల్చర్ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేశారని ఘనత బాబు జగ్ జీవన్ రామ్ కే దక్కుతుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగ్ జీవన్ రామ్ ని కొనియాడారు.

## సామాజిక సేవా తత్పరుడికి డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు




**నంద్యాల ఏప్రిల్ 5 (రిపబ్లిక్ న్యూస్) :** బాల అకాడమీ రవీంద్ర పాఠశాల డైరెక్టర్ ఎంజీవి రవీంద్రనాథ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారు. దక్షిణ ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ( ఎస్ పి ఎల్ టి ఓ) సాహిత్యం, విద్య, సామాజిక సేవా రంగాల్లో కృషి చేసిన ప్రముఖులను ఈ అవార్డుకు ఎంపిక చేశారు ఈ అవార్డును గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏప్రిల్ 13 వ తేదీన ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రధానం చేస్తారు. సాహిత్యం ,విద్య ,సామాజిక సేవా రంగాలలో విశేషమైన కృషి చేయడమే కాకుండా దీనులకు, అనాధలకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు వారికి అవసరమైన ఉపాధి అవసరాలను కల్పిస్తూ వారికి ఆపన్న హస్తం అందించిన సహృదయుడు, సేవా తత్పరుడు.ఇంటర్నేనల్ లయన్స్ సేవా సంస్థలో వివిధ హోదాలలో కొనసాగుతూ విద్యారంగానికి సమాజానికి ఉపయోగపడే చైతన్య కార్యక్రమాలను, అవగాహన సదస్సులను నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి నిరంతరం శ్రమించే సామాజికవేత్త, సౌశీల్యుడు అయినా ఎం.జి.వి. రవీంద్రనాథ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు గ్రహీతగా ఎంపికైన శుభ సందర్భంగా సుందరం (ఏపీపీఎస్ఎ) ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ పాలకమండలి చైర్మన్, సుబ్రహ్మణ్య రాజు స్టేట్ ప్రెసిడెంట్ (ఏపీపీఎస్ ఏ) దండే దస్తగిరి ప్రాంతీయ అధ్యక్షులు (ఏపీపీఎస్ఎ), కో ఆప్షన్ కౌన్సిలర్ పడకండ్ల సుబ్రహ్మణ్యం గారు మరియు ఏపీపీఎస్ఎ టౌన్ అసోసియేషన్ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధువులు, రవీంద్ర పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**






**నంద్యాల క్రైం, ఏప్రిల్ 5, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి శనివారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిభందనలపై పోలీసు అదికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలనలతో జిల్లా వ్యాప్తంగా అన్నీ పోలీసు స్టేషన్ ల పరిధులలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శనివారం నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆద్వర్యంలో నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు సుమారు 100 మంది ఆటో డ్రైవరులతో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలతో పాటు నంద్యాల పట్టణానికి చెందిన, ప్రతి రోజు నంద్యాల పట్టణానికి వచ్చే సీరియల్ నెంబర్ లేని ఆటోలకు నంబర్లు ఇచ్చి అవగాహన కల్పించారు. నంద్యాల టౌన్ నందు ట్రాఫిక్ పోలీసు అధికారులు ఆటోలకు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదు. నిభందనలకు వ్యతిరేకంగా వన్ వే లో రాంగ్ రూట్ ప్రయాణం చెయ్యరాదు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ఆటో డ్రైవ్ చేయడం ప్రమాదకరం. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయరాదు. రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయి కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని అటువంటి సమయంలో, ఆటోలు ఎక్కువగా పబ్లిక్ ప్రదేశాలలో తిరుగుతుండటం వల్ల, వాటి మీద రహదారి భద్రతకు సంబంధించిన సందేశాలతో కూడిన స్టిక్కర్లు అంటించడం ద్వారా ప్రజలకు పోలీసు వారి సందేశము అందుతుంది అనే ఉద్దేశ్యముతో ఆటోలకు రహదారి భద్రత సూచనలు ఉన్న స్టిక్కర్లు అంటించడము అయినది.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజ్జీవనరామ్

**- శకుంతల రాయలసీమ**



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 05(రిపబ్లిక్ న్యూస్):** సమాజంలో పేద అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జివనరామ్ అందించిన సేవలు ఆచరణీయమని రాయలసీమ మహిళ సంఘ్ అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి, పొదుపు మహిళల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, రాయలసీమ శకుంతల అన్నారు. దూరదృష్టితో దేశ రాజకీయాలను జగ్జివనరామ్ దిశానిర్దేశం చేశారని శకుంతల పేర్కొన్నారు .బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు నగరంలోని అశోక్ నగర్ పట్టణ నిరాశ్రయుల వసతి గృహ కేంద్రంలోను.. కర్నూలు నగరంలో ఆర్ఎస్ రోడ్డు నందుగల బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి శనివారం నాడు పూలమాలతో పలు నాయకులతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధునిగా బాబు జగ్జీవనరామ్ దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సమర్ధుడైన పరిపాలకునిగా దేశానికి నిష్కళంకమైన సేవలు అందించారని సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల హక్కులకోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. జగ్జీవనరామ్ 35 ఏళ్ల పాటు క్యాబినెట్ మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించి అనేక శాఖలు నిర్వహించారని అలాంటి మహోన్నతుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచి ఆయన ఆశయాల కోసం పోరాటం చేయాలని శకుంతల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ కేర్ టెకర్ లత్రశ్రీ, వివిధ సంఘాల నాయకులు,నిరాశ్రయు మహిళలు పాల్గొన్నారు.

## పాములపాడులో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం : కె.సురేష్ బాబు (ఎస్సై)





దేశ పోరాటం ప్రతినిధి పాములపాడు:- కర్నూలు రేంజ్ డీఐజీ ఆదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) సూచనలతో పాములపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించుటకుగాను ఈ దినము పాములపాడు బస్టాండ్ సెంటర్ నందు స్థానిక ఆటో డ్రైవర్లతోను, స్థానిక ప్రజలతోను హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, హెల్మెట్ ధరంచనిచో జరిగే ప్రమాదములు మరియు ఆటోలలో ప్యాసెంజర్స్ ను ఓవర్ లోడ్ గా ఎక్కించుకొనుట వలన కలుగు ప్రమాదములు, డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఆర్ సి మరియు ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత మరియు డయల్ యువర్ 100 కాల్ యొక్క ప్రాధాన్యత గురించి,తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ జె.యాగంటి, పోలీసు సిబ్బంది, డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## మహానంది గుంతకల్ రైల్వే డి ఆర్ ఎం అధికారి పూజలు



మహానంది, ఏప్రిల్ 5,(రిపబ్లిక్ న్యూస్): మహానందిలో గుంతకల్ డి ఆర్ఎం శ్రీ సి.ఎస్ గుప్తా, మరియు సీనియర్ డి ఎస్ టి బి.చంద్రశేఖర్ ,మరియు సీనియర్ డి ఓ మ్ .శ్రవణ్ కుమార్ వారి సిబ్బంది శ్రీ మహానందీశ్వర స్వామి కామేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములను అందజేశారు.

## మహానందిలో జిల్లా పంచాయతీ అధికారి పూజలు



మహానంది, ఏప్రిల్ 5,(రిపబ్లిక్ న్యూస్): పంచాయతీరాజ్ శాఖ నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీలుల్లా, కుటుంబ సభ్యులు శనివారం శ్రీ మహానందీశ్వర స్వామి, కామేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. దర్శనం అనంతరం స్థానిక అలంకార మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామి, అమ్మ వారి తీర్థ ప్రసాదములను అందజేశారు.

## వ్యక్తిపై దాడి కేసులో పురోగతి శూన్యం



మహానంది,ఏప్రిల్ 5, (రిపబ్లిక్ న్యూస్):మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన రసూల్ , బనగానపల్లె గ్రామానికి చెందిన కరిముల్లా, ఫాతిమాభి అనే వ్యక్తులు గోస్పాడు మండలం జిల్లెల్ల రాంపుల్లయ్య అనే వ్యక్తి పై దాడి చేసి గాయపరిచిన కేసులో పురోగతి శూన్యం అని అఖిలభారత వడ్డెర సంఘం కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు మహానందిలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. బాధితుడుని శ్రీనగరం సమీపంలోని అరటి పొలాల్లోకి తీసుకువెళ్లి చితకబాది రక్త గాయాలు కావడంతో మరణించాడని వదిలిపెట్టి పోయారని అన్నారు. బాధితుడుని పోలీసులు ఆ సమయంలో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని పేర్కొన్నారు. తర్వాత ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. కానీ నిందితులను మాత్రం నేటికీ అరెస్టు చేయలేదని మహానంది పోలీసులు నిందితులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. నిందితులను అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com